ఐసెట్ కన్వీనర్‌గా కామర్స్ ప్రొఫెసర్ నరసింహాచారి

హనుమకొండ చౌరస్తా, జనవరి 27 : కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ ప్రొఫెసర్ నరసింహాచారిని టీఎస్ ఐసెట్-2024 కన్వీనర్‌గా నియమిస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. నరసింహాచారి 2007లో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జాయిన్ అయ్యారు. 2019లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2022లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్‌గా, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా, విశ్వవిద్యాలయ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, ఐక్యూఏసీ డైరెక్టర్‌గా, కామర్స్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో 65కిపైగా పరిశోధనా పత్రాలు సమర్పించారు.

కొత్తకొండలో ప్రత్యేక పూజలు

భీమదేవరపల్లి, జనవరి 27 : కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో శనివారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ కూరాకుల జ్యోతి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోరమీసాలు సమర్పించారు. అనంతరం గుమ్మడికాయ నెత్తిన పెట్టుకుని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో కిషన్ రావు శేష వస్త్రం, స్వామివారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధిని గురించి ఈవో కిషన్ రావు, అర్చకులతో చర్చించారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నర్సంపేటరూరల్, జనవరి 27: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్ కోరారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యావంతుడు, గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారంతా ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జీలు గోనె యువరాజ్, రాయిడి దుష్యంత్‌రెడ్డి, నాయకులు మహేందర్, నాయిని వేణు, బైరి నాగరాజు, యుగేంధర్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

పర్వతగిరి, జనవరి 27: క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బీ వీరన్న, ఆర్గనైజర్ పిండి కొమురయ్య అన్నారు. దౌలత్‌నగర్‌లో ఉమ్మడి జిల్లాస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసం, దేహ దారుఢ్యం పెంపునకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు బండి వెంకటేశ్వర్లు, పిండి మల్లికార్జున్, కత్తుల శ్రీనివాస్, నల్లగొండ సూర్యప్రకాశ్, ఎస్ఎంసీ వైర్మన్ బొమ్మెర సుధాకర్ పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

నర్సంపేటరూరల్, జనవరి 27: పట్టణంలోని పద్మశాలీ గార్డెన్‌లో సోమవారం నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్ తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. డివిజన్‌లోని అన్ని మండలాల నుంచి ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

అన్నారం దర్గాలో ఉర్సు ప్రారంభం

సంధల్ తీసుకొస్తున్న భక్తులు

పర్వతగిరి, జనవరి 27: అన్నారం షరీఫ్ దర్గాలో శనివారం రాత్రి ఉర్సు ప్రారంభమైంది. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ముజావర్ బోలేషావలి ఇంటి వద్ద హైదరాబాద్ నుంచి వచ్చిన బృందం ఖవ్వాళీ గేయాలాపన కార్యక్రమం నిర్వహించింది. పోలీసు బందోబస్తు నడుమ సంధల్(గంధం) ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఎస్సై వీరభద్రరావు నేతృత్వంలో బందోబస్తు చేపట్టారు. వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ రియాజ్‌పాషా, సూపరెంటెండెంట్ ఆజాద్ ఏర్పాట్లు చేశారు. దర్గాను ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ సతీశ్‌బాబు, సీఐ శ్రీనివాస్ సందర్శించారు. దర్గా ప్రాంగణంలో పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Pharmacist, Typist, Personal Assistant, MEP Manager, PRO (MBA Marketing), with Hospital Experience Qualified. Cont: 7337313271, 9949499959.
NTW-00

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424

కావలెను

★Srinivasa Pinnacle Hospital లో పని చేయుటకు Duty Doctors, Nursing Staff, B-Pharmacy మరియు Degree చేసిన వారు కావలెను. Resume తీసుకొని సోమవారం 29th Jan, 12pmకి రాగలరు.
NTW-00

REAL ESTATE

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి।।-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1-డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

CHANGE OF NAME

★I, MOHAMMED YASMEEN (New Name), previously YASMIN (Old Name), W/o. MOHAMMED SALAUDDIN AYUB KHAN, R/o. H.No. 1-418/2, Indira Nagar, Narsampet, Warangal Dist.- 506132, T.S., for all purpose.
NTW-00

CHANGE OF NAME

★I, MOHAMMED SALAUDDIN AYUB KHAN (New Name), previously SALAUDDIN AYUB KHAN (Old Name), S/o. MOHAMMED ABDUL RAHEEM KHAN, R/o. H.No. 1-418/2, Indira Nagar, Narsampet, Warangal Dist.- 506132, T.S., for all purpose.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

కాళోజీ కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

సమీక్షా సమావేశంలో వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, జనవరి 27 : బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనులపై కుడా అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులతో ఆయన సమీక్షించారు. ఆడిటోరియం, హాల్ తదితర నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నగరానికి వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాళోజీ కళాక్షేత్రం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారని, అందుకు అనుగుణంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు పాల్గొన్నారు.

అసోసియేషన్‌కు అండగా ఉంటా

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ 6వ డివిజన్ లష్కర్‌బజార్‌లో ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శనివారం డైమండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, నీలిమా దంపతులకు సంఘం బాధ్యులు జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మిర్యాల కార్ దేవేందర్, ఉపాధ్యక్షుడు టి.శివ రాజ్, కార్యదర్శి బీఎస్ఎన్ గుప్తా, కోశాధికారి వెన్ను కొండయ్య, ఈసీ మెంబర్స్, కార్పొరేటర్ చెన్నం మధు, ఏ.సంతోష్, ఆర్.రమేశ్, ఎం.రాజేశ్, రంజిత్, చీఫ్ అడ్వైజర్ బూర అశోక్‌గౌడ్, లీగల్ అడ్వైజర్ జీ వినోద్, గౌరవసభ్యుడిగా ఎంకే సూరజ్‌రావు పాల్గొన్నారు.

పేదలకు వరం 'కల్యాణలక్ష్మి' : ఎమ్మెల్యే యశస్విని

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రాయపర్తి, జనవరి 27: పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతున్నదని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండలంలోని 96 మంది లబ్ధిదారులకు రూ. 9,11,136 విలువైన చెక్కులను శనివారం ఆమె పంపిణీ చేశారు. అలాగే, ఓని రాగన్నగూడెంలో పలు అభివృద్ధి పనులతోపాటు క్రీడా ప్రాంగణం, సెంట్రల్ లైటింగ్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిమిరెడ్డి, జడ్పీటీసీ కుమార్, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రేవూరి

కొకొండ జీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

నడికూడ, జనవరి 27 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొకొండ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్, సీడీపీ నిధుల నుంచి రూ. 26 లక్షలతో నిర్మించిన నూతన జీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుందన్నారు. గ్రామంలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని, ప్రాధాన్యతా క్రమంలో వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల రమేశ్, ఉప సర్పంచ్ సురేశ్, పంచాయతీ కార్యదర్శి సాగర్ పాల్గొన్నారు.

ఉరేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

అఖిల(ఫైల్)

గిర్మాజీపేట, జనవరి 27: ఉరి వేసుకొని బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ 33వ డివిజన్ పెరుకవాడలో శనివారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ముంజ అఖిల(17) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నది. ప్రేమ విషయమై తల్లి కోమల మందలించడంతో మనస్తాపం చెందిన బాలిక ఇంట్లో ఉరివేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి..

చెన్నారావుపేట, జనవరి 27: ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నంబర్ వన్ కాలనీలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సాదు చిరంజీవి (35) ఆర్థికంగా, కుటుంబ కలహాలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

ఆత్మకూరు, జవవరి 27 : చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధురాలు శనివారం మృతి చెందింది. సీఐ రవిరాజు కథనం ప్రకారం.. ఆత్మకూరు శివారులో ఈ నెల 25న బైక్ ఢీకొట్టగా వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ద్విచక్రవాహన దారుడిపై కేసు నమోదు చేశామని సీఐ అన్నారు.

వడ్డేపల్లిలో మద్యం సీజ్

సుబేదారి, జనవరి 27 : వడ్డేపల్లిలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న పెసరు రాజ్‌కుమార్ నివాసంలో శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ.74,770 విలువైన మద్యం పట్టుకున్నారు. బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

2.1 కేజీల గంజాయి పట్టివేత

హసన్‌పర్తి, జనవరి 27: కళాశాల విద్యార్థులకు గంజాయి విక్రయించేందుకు వస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హసన్‌పర్తి బస్టాండ్‌లో పోలీసులు తనిఖీలు చేస్తుండగా కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన పిట్టల నాగరాజు(22) పారిపోతున్నాడు. వెంటనే అతడిని పట్టుకొని తనిఖీ చేయగా 2.1 కేజీల గంజాయి లభించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గురుకులం నుంచి పారిపోయిన విద్యార్థులు

హసన్‌పర్తి, జనవరి 27: జయగిరిలోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు శుక్రవారం రాత్రి పారిపోయారు. వారు చింతగట్టు వద్ద తిరుగుతుండడంతో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చూసి ప్రశ్నించాడు. తాము గురుకుల పాఠశాల నుంచి వచ్చినట్లు వారు చెప్పారు. దీంతో అతడు పాఠశాలకు సమాచారం అందించాడు. అయితే, దీనిపై శనివారం హెచ్ఎం విజయజ్యోతిని వివరణ కోరగా, ఆమె పొంతనలేని సమాధానం చెప్పారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

దివ్యాంగుల గ్రీవెన్స్

ఖిలావరంగల్, జనవరి 27: వరంగల్ కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌కు 17 దరఖాస్తులు వచ్చాయి. వీటిని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే స్వీకరించారు. నర్సంపేటలోని జిల్లా దవాఖానలో సదరం క్యాంప్ నిర్వహించాలని ఎండీ అజీమ్, అంబడి రాజేందర్, పాక చక్రపాణి, నూకల కృష్ణమూర్తి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శారద, డీఎంహెచ్‌వో వెంకటరమణ పాల్గొన్నారు.

పది పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, జనవరి 27 : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి పరీక్షలకు వారిని ఏ విధంగా సిద్ధం చేయాలనే అంశాలపై చర్చించారు. పదో తరగతి విద్యార్థులకు రివిజన్ క్లాసులను నిర్వహించాలన్నారు. రోజు విద్యార్థుల హాజరును పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై పాల్గొన్నారు.

ఫిబ్రవరి ఒకటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

గిర్మాజీపేట, జనవరి 27: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కాక మాధవరావు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రారంభమై 15 వరకు మూడు దశల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో జనరల్ కోర్సులకు 35, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలకు 14 మొత్తం 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో బ్యాచ్‌ల వారీగా నిర్వహిస్తామని వెల్లడించారు. జనరల్ కోర్సుల (సెకండియర్)లో 3,551, ఒకేషనల్ కోర్సు ఫస్టియర్‌లో 960, సెకండియర్‌లో 822 కలిపి మొత్తం (జనరల్+ ఒకేషనల్) 5,333 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ప్రాక్టికల్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు అవసరమైన జవాబుపత్రాలను తన కార్యాలయం నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేస్తామన్నారు. పరీక్షా కేంద్రాలను డెక్ మెంబర్లు పర్యవేక్షిస్తారని తెలియజేశారు.

నాణ్యత పాటిస్తేనే బిల్లుల చెల్లింపు : గ్రేటర్ కమిషనర్

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్, జనవరి 27 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు చెల్లిస్తామని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం ఆయన నగరంలోని పలు డివిజన్లలో పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపుల్లో భాగంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. టెండర్ నిబంధనలకు లోబడి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో డీఈ రవికుమార్, ఏఈ హరికుమార్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

అక్రమ నిర్మాణాలపై గ్రేటర్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. 11వ డివిజన్ కాపువాడలో సిల్ట్, ఫోర్ ప్లస్ అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పెంట్ హౌస్‌ను గ్రేటర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. 42వ డివిజన్ నాయుడుపెట్రోల్ పంప్ సమీపంలోని 140 సర్వే నంబర్ పుల్లాయకుంటలో ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాలను తొలగించారు.

దాతలను వేడుకుంటున్న మౌనిక, నాగరాజు

మా కొడుకు ప్రాణాలు కాపాడండి

వైద్యసాయం కోసం దాతలను వేడుకున్న తల్లిదండ్రులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 27 : దాతలు ముందుకు వచ్చి తమ కొడుకును కాపాడాలని ములుగు జిల్లా చల్వాయికి చెందిన తల్లిదండ్రులు మౌనిక, నాగరాజు వేడుకున్నారు. శనివారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. తమకు కవల పిల్లలు రాము, లక్ష్మణ్ ఉండగా, లక్ష్మణ్ ఈ నెల 17న ఆడుకుంటూ కిందపడడంతో తలకు గాయమై ఫిట్స్ వచ్చిందని తెలిపారు. ములుగు హాస్పిటల్‌కు తరలించడంతో హనుమకొండకు తీసుకెళ్లాలని సూచించారని పేర్కొన్నారు. అంబులెన్స్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకురాగా డాక్టర్ సీటీ స్కాన్ తర్వాత తలలో రక్తం గడ్డ కట్టిందని, వెంటనే ఆపరేషన్ చేయాలని, లేదంటే బాబు ప్రాణానికి ప్రమాదమని చెప్పారని వివరించారు. అదేరోజు రాత్రి బంధువులు, దాతల సాయంతో ఆపరేషన్ చేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స జరుగుతోందని, రోజుకు రూ.65వేల వరకు ఖర్చవుతోందని ఆవేదన చెందారు. దాతలు 80089 94920, 99631 74160 నంబర్లకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సాయం చేయాలని వేడుకున్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఖానాపురం, జనవరి 27: మహిళా సంఘాల్లోని ప్రతి సభ్యురాలు పొదుపును వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీవో గొట్టె శ్రీనివాస్ సూచించారు. మండలకేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో శనివారం వీవోఏలతో ఆయన సమీక్షించారు. సెర్ప్ కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఏపీఎం సుధాకర్, డీపీఎం దయాకర్, చంద్రశేఖర్, భవాని, కవిత, కృష్ణకుమారి పాల్గొన్నారు.

శివనగర్‌లో చోరీ

ఖిలావరంగల్, జనవరి 27 : శివనగర్‌లో చోరీ జరిగిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శివనగర్‌కు చెందిన పూజారి రవి తన కుటుంబ సభ్యులతో కలిసి రాజస్థాన్‌కు వెళ్లాడు. తన ఇంటి పక్కనే ఉన్న సోదరుడు తలుపులు తెరిచి ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని 15 తులాల బంగారు, పావు కిలో వెండి ఆభరణాలతోపాటు రూ. 45 వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బాధితుడు ఫోన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్‌కాలనీ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

వాడీవేడిగా మండల సభ

ఆత్మకూరు, జనవరి 27 : వారం రోజుల నుంచి ఓ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పెద్దపెద్ద గుంతలు తీస్తూ మట్టిని అక్రమంగా తవ్వుతున్నా ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపీపీ మార్క సుమలత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్ష తన సమావేశం జరిగింది. సమావేశంలో ఇరిగేషన్ ఏఈ జ్యోతి రాణి మాట్లాడుతూ.. కటాక్షపురం చెరువులో మట్టి తవ్వకాలు చేస్తున్నది వాస్తవమేనని చెప్పగా, నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద గుంతలు తీయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఎంపీపీ హెచ్చరించారు. ఇప్పటికైనా వాటిని పూడ్చాలన్నారు. గృహలక్ష్మీ పథకంలో పేదలు ఇల్లు కట్టుకున్నప్పటికీ బిల్లులు రావడం లేదని కొత్తగట్టు సర్పంచ్ బోళ్ల నరేశ్ ఆరోపించారు. గ్రామంలో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసినా బిల్లులు రావడం లేదని, ఇబ్బందులు పడుతున్నామన్నారు. అప్పులు తెచ్చి పనులు చేశామని సర్పంచ్‌లు నరేశ్, యాదగిరి, వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్త చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కక్కెర్ల రాధిక, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, పీఆర్ ఏఈ, విద్యుత్ ఏఈ లలిత, రవికుమార్, పశువైద్యాధికారి ధర్మానాయక్, వైద్యాధికారి స్పందన పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మార్నేని

వడిచెర్ల కుటుంబానికి ఆర్థిక సాయం

ఐనవోలు, జనవరి 27 : నందనం సొసైటీ డైరెక్టర్ వడిచెర్ల శ్రీనివాస్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా, శనివారం డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, డైరెక్టర్లతో కలిసి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు.

జిల్లా దవాఖాన పనులను త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే దొంతి

అధికారులతో సమీక్షిస్తున్న మాధవరెడ్డి

నర్సంపేటరూరల్, జనవరి 27: జిల్లా దవాఖాన నిర్మ